

సీటు పొందిన అభ్యర్థికి అలాట్‌మెంట్ లెటర్‌ను అందిస్తున్న డైరెక్టర్ బాలునాయక్ తదితరులు

# జేఎన్‌టీయూలో స్పాట్ అడ్మిషన్ల సందడి

**హైదరాబాద్, సుల్తాన్‌పూర్, జగిత్యాల కాలేజీల్లో హాట్‌కేకుల్లా సీట్ల భర్తీ**

**నేడు మంథని, సిరిసిల్ల, పాలేరు కాలేజీల్లో..**

**రేపు వనపర్తి, కోస్గి, మహబూబాద్ కాలేజీల్లో..**



హైదరాబాద్ సిటీ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి) : ఎప్‌సెట్ మూడో విడత కౌన్సెలింగ్ అనంతరం జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీ నిమిత్తం స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించారు. బుధవారం ఉదయం వర్సిటీ అడ్మిషన్ల విభాగంలో జరిగిన కౌన్సెలింగ్‌కు సుమారు 200మంది అభ్యర్థులతోపాటు, వారి తల్లిదండ్రులు తోడు రావడంతో క్యాంపస్‌లో సందడి వాతావరణం నెలకొంది. హైదరాబాద్ జేఎన్‌టీయూ కాలేజీలోని వివిధ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లలో 26, సుల్తాన్‌పూర్‌లో 8, జగిత్యాలలో 2 సీట్లు ఖాళీగా ఉండగా జగిత్యాలలో ఒక సీటు మినహా మిగిలిన సీట్లన్నీ హాట్ కేకేల్లా భర్తీ అయ్యాయని అడ్మిషన్ల విభాగం డైరెక్టర్ బాలునాయక్ తెలిపారు. గురువారం మంథని, సిరిసిల్ల, పాలేరు కాలేజీల్లో, శుక్రవారం మహబూబాబాద్, వనపర్తి, కోస్గి జేఎన్‌టీయూ

మిగతా 6వ పేజీలో..

## జేఎన్‌టీయూలో స్పాట్ అడ్మిషన్ల సందడి

**(5వ పేజీ తరువాయి)**

కాలేజీల్లో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ కౌన్సెలింగ్‌ను హైదరాబాద్ క్యాంపస్‌లోనే నిర్వహిస్తామని చెప్పారు. స్పాట్ కౌన్సెలింగ్‌లో అభ్యర్థుల ఎప్‌సెట్ ర్యాంకు, రిజర్వేషన్ కేటగిరి, ఇంటర్‌మీడియట్ మార్కుల్లో మెరిట్ ఆధారంగా సీట్ల భర్తీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఉదయం 10 గంటల తర్వాత మొదట వచ్చిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. అభ్యర్థులు అన్ని సర్టిఫికెట్లతోపాటు ఫీజు డబ్బులు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

# ముగిసిన ఐసెట్ కౌన్సెలింగ్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో బుధవారం ఐసెట్ కౌన్సెలింగ్ ముగిసింది. రెండోరోజు ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ పర్యవేక్షణలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2.30వరకు జరిగింది. మొత్తం 150మందికి గాను 143మంది విద్యార్థులు హాజరుకాగా వారి ధ్రువపత్రాలను ఉద్యోగులు పరిశీలించి రసీదులు అందజేశారు.